# తెదేపా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్14(ప్రభాతవార్త):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని రామలింగేశ్వరపేటలో గల తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మాజీ మంత్రి తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ



ఇన్చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో, తెలుగుదేశం పార్టీ ఎస్సీ బీసీ మైనారిటీ నేతల ఆధ్వర్యంలో,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ,సామాజిక న్యాయం మానవ హక్కుల కోసం పోరాడిన సామాజిక సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,సామాజిక న్యాయం సమానత్వం సోదర భావం తో ఉండాలని కలలుగన్న యోధుడని, తన రాజ్యాంగ రచనలో ప్రజలందరికీ సమాన హక్కులను కల్పిస్తూ స్త్రీలకు కూడా సమానత్వంతో పాటు సమానవేతనం కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ బీసీ మైనారిటీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# భావితరాలకు అంబేద్కర్ సిద్ధాంతాలను తెలియ జేయాలి : దేవరపల్లి రాజమోహన్

**తెనాలి టౌన్ ఏప్రిల్14(ప్రభాతవార్త):** పట్టణంలోని చినరావూరు పార్క్ సమీపానగల బిఆర్. అంబేద్కర్ కాలేజ్ సమీపంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను, మంగళవారం విశ్రాంతి బ్యాంకు మేనేజర్ దేవరపల్లి రాజమోహన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిధులుగా సిద్ధార్థ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు భాస్కర్, విశ్రాంత బ్యాంకు మేనేజర్ కూచిపూడి ఏసుదాసు బాబు, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి సింగంపల్లి దానం అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరిల్ బాబు హాజరయ్యారు. కార్యక్రమ సభపరిచయ కార్యక్రమాన్ని న్యాయవాది శుద్ధపల్లి మురళీధర్ నిర్వహించగా,బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి చోడవరపు భాస్కరరావు పర్యవేక్షించారు. ఆ కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతూ,అంబేద్కర్ ఆశయాలను భావి తరాలకు తెలియజేయాలని ఆయన ఆశయాలు అజరామరంగా ఉండాలని వెల్లడించారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అన్నారు. భారత రత్న ఖ్యాతి ఆయనకు దక్కటానికి గల కారణం ఆయన రచించిన రాజ్యాంగమేమని తెలిపారు. దళిత వర్గాల్లో పుట్టిన అంబేద్కర్ ఆ కష్టాలను ఛేదించుకొని ఉన్నత స్థానాలకు చేరుకొని కేంద్రమంత్రిగా పనిచేసే భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడం గొప్ప విషయం అన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలంకృతం గావించి అంజలి ఘటించారు. కేక్ కట్ చేసి సంతోషంగా అందరికీ పంపిణీ చేశారు. విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు విద్యా సంబంధిత వస్తువులు పంపిణీ చేశారు. అంబేద్కర్ కళాశాల ప్రాంగణం వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ప్రతి ఏట అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ కళాశాల వద్ద నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఆ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు దయాసాగర్, నాయకులు దున్న రాబర్ట్, గురిందపల్లి వేమయ్య, జొన్నకూటి నీలాంబరం, విశ్రాంత ఉపాధ్యాయులు, కొండముది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నీటిని కదిల్చిన "అంబేడ్కర్" చలనచిత్రం

## మాజీ మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి

**తెనాలి టౌన్ ఏప్రిల్14(ప్రభాతవార్త):** అంబేద్కర్ సినిమా చూస్తుంటే మనసు అదుపుతప్పి కన్నీటిని కదిల్చాయని, ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ మాజీ ఛైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు.చిత్రంలో అనేకపర్యాయాలు భావోద్వేగానికి గురయ్యానని ఆమె పేర్కొన్నారు.స్థానిక ప్రిన్స్ హోటల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం ఆలూరి సుందర రామయ్య నిర్మాణంలో దిలీప్ రాజా దర్శకత్వంలో రూపొందించిన



అంబేద్కర్ చిత్రాన్ని ప్రదర్శించారు.టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి అధ్యక్షత వహ్హించారు.భారత దేశానికి అంబేద్కర్ దార్శనికుడని ఆయన కొనియాడారు.రాజ్యాంగఫలాలను భారతీయులందరూ వివిధ రకాలుగా అనుభవిస్తుంటే అంబేద్కర్ ను ఒక వర్గానికి చెందినవారని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలే తిప్పికొట్టాలని కత్తెర సురేశ్ కుమార్ అన్నారు.అంబేద్కర్ చిత్రానికీ దర్శకత్వం వహించిన దిలీప్ రాజు మాట్లాడుతు,సినిమా తీసి అంబేద్కర్ రుణం తీర్చుకోగలి గానన్నారు. ఇంతటి మహత్తర అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలను తెలిపారు.అంబేద్కర్ చిత్రానికీ రాష్ట్ర ప్రభుత్వమే నిధులను మంజూరు చేసినట్లు దిలీప్ రాజా చెప్పారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రంలో నటించిన నాగమణి,సోమేష్, మధుకర్, బెల్లంకొండ వెంకట్, అలపర్తి వెంకటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, మన్నె సత్యనారాయణ తదితరులు పాలగొన్నారు.తోలుత రాజకుమారి స్విచ్ ఆన్ చేసి అంబేద్కర్ చిత్రాన్నీ ప్రారంభ్బిచగా నిర్మత ఆలూరి సుందర రామయ్యా వందన సమర్పణ చేసారు.ఈ సందర్భంగా నటీనటులను సత్కర్నిచారు .ముందుగా చిరంజీవి గ్రీష్మ భరత నాట్యం ప్రదర్శన జరిగింది.

# ప్రపంచ మేధావి అంబేడ్కర్‌కు జయంతి నివాళి

**తెనాలి టౌన్ ఏప్రిల్14(ప్రభాతవార్త):** సామాజిక న్యాయం మానవ హక్కుల కోసం పోరాడిన సామాజిక సంస్కర్త అంబేద్కర్ అని,ఆయన ఒక ప్రపంచ మేధావి అని,తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. మంగళవారం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్లో గల డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి,డాక్టర్ చందు సాంబశివుడు పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ మహిళా కార్మిక సమానత్వపు హక్కుల పోరాట యోధుడని, ఆయన సామాజిక సంస్కర్త మరియు ఆర్థికవేత్త యే అంతేకాకుండా ఒక న్యాయవాదిగా గొప్ప పెరుగడించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత గా రాజ్యాంగ రచనల్లో ఆయన పొందుపరిచిన కుల వివక్ష అంటరానితనాన్ని నిషేధించే నిబంధనలు పొందుపరచారని, అంతేకాకుండా స్వేచ్ఛ సమానత్వపు సోదర భావం అనే సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరచి అందరివాడిగా మన్ననలు అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్నంశెట్టి శివరామకృష్ణ ప్రసాద్, తెనాలి టౌన్ ఉపాధ్యక్షులు ద్వారకా శ్రీనివాస్, మాజీ తెనాలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోలా శంకర్,పెనుగొండ శివకుమార్, భీమా రమేష్,పి స్టీవెన్ బాబు,ఏ. కృష్ణ,పోలేరామ్, శ్రీనివాసరావు,ఎన్. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.





# కల్వర్ట్ పనులు పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ, ఏప్రిల్14,(ప్రభాతవార్త):** పురపాలకసంఘ పరిధిలో, మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు,16 వ వార్డులోని సీతాంబ హోటల్ సమీపంలో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు పరిశీల్నిచి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,పనులు వేగవంతంగా పూర్తి అయ్యే విధంగా చూడాలని సిబ్బంది కి సూచించారు. మురుగు నీరు రోడ్ల పైకి చేరకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు తెలియజేశారు.కమీషనర్ వెంట అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



# దుగ్గిరాల తెదేపా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**దుగ్గిరాల,ఏప్రిల్14,(ప్రభాతవార్త):** దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మంగళవారం మండల యస్సీ సెల్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు, దుగ్గిరాల లో ఉన్న పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిచారు,ఎంపీపీ కార్యాలయం లో జరిగిన జయంతి వేడుకలలో కూటమి నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేడ్కర్ యావత్ భారత జాతి గర్వించదగ్గ మహానేతఅని,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అనన్యమని,ఆయన అందించిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడికి సైతం ఓటు హక్కు, స్వేచ్ఛ లభిస్తున్నాయన్నారు, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలుస్తుందని శ్రీ అనిత పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు,మండల బీజేపీ అధ్యక్షులు అడపా వెంకటరావు,దుగ్గిరాల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఉన్నం యూన్సీ రాణి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్,దుగ్గిరాల ఎంపీపీ జబిన్, మండల యస్సీ సెల్ అధ్యక్షులు పినపాటి కరుణాకర్, మండల యువత అధ్యక్షులు దేవరపల్లి మహేష్ బాబు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుస్సా నాగరాజు,గద్దె వాసు, వెనిగల్ల కృష్ణ ప్రసాద్,ఈమని సర్పంచ్ సిద్దెల హరిణి,నూకతోటి రవి,కాబోతు దేవదాసు, కంచర్ల మోహనరావు,పసుపులేటి రవి యాదవ్, నెమలికంటి దేవదాసు, కర్రి రమేష్, లక్ష్మి రాజ్యం,రుద్రపాటి వీరాస్వామి,వాసిరెడ్డి వినోద్, శంకర్ నాయక్, సాంబయ్య, వీరంకి సాంబయ్య తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# తెనాలి మండల తహశీల్దార్ గోపాలకృష్ణకు "సోషల్ జస్టిస్ "పురస్కారం ప్రధానం

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్14(ప్రభాతవార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక ఐతానగర్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బి.ఎస్.ఏ యూత్ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకలకు తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై,డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ప్రపంచ మేధావిగా పేరుగాంచిన డాక్టర్ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడే కాకుండా, సామాజిక మార్పుకు మార్గదర్శకుడిగా నిలిచారని, సమాన హక్కులు,సామాజిక న్యాయం,విద్య ప్రాధాన్యతపై ఆయన చూపిన దారి దేశానికి దిక్సూచి" అని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. నంతరం కారుమంచి సునీల్ సందీప్ మాట్లాడుతూ,"డాక్టర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని,అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం అందాలని ఆశించిన మహాజ్ఞాని అని,కార్మికుల హక్కులు, మహిళల స్వేచ్ఛ కోసం పోరాడిన దార్శనికుడని,ఆయన ఆలోచనలను అనుసరించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను కాపాడగలమన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో అంబేద్కర్ చేసిన సేవలు అపారమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం బి.ఎస్.ఏ యూత్ సభ్యులు తహశీల్దార్ గోపాలకృష్ణను "సోషల్ జస్టిస్ అవార్డు" మరియు "మనసున్న మండల తహశీల్దార్" బిరుదులతో ఘనంగా సత్కరించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కారుమంచి సునీల్ సందీప్,బొనిగల ప్రదీన్,బొనిగల ప్రవీణ్, బొనిగల విజయ్,దేవరపల్లి నాగరాజు,సంతోష్, ఏసుబాబు,బొనిగల దీనారాజ్, ప్రభాకర్,బెనహర్, గెద్దటి జ్ఞానరాజు,మద్దాల రవికుమార్,మేకతోటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ, ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**తెనాలి టౌన్ ఏప్రిల్14(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్లో మంగళవారం బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభ నిర్వహకులు ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అక్కి దాస్ కిరణ్ కుమార్ సభా పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది కనపర్తి బెనహర్ వ్యవహరించారు.ముఖ్య అతిథులుగా ఏఎస్ఎన్ కళాశాల కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్ విచ్చేశారు.ఇంకా ఎంపీపీ ధర్మరాజులు చెన్నకేశవులు, ఎంఈఓ వి.జయంతి బాబు, కట్టేవరపు దేవానంద్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, దేవరకొండ శంకర్,బండి కల్ల సతీష్ బాబు, షేక్ దుబాయ్ బాబు, షేక్ గోల్డ్ రహిమ, గౌరవ అతిథిలుగా విచ్చేశారు. ఈ కార్యక్రమనికి ప్రధాన వక్తగా పిల్లి వాసు వ్యవహారించారు.మరియు విశిష్ట సేవ చేసిన వారికి అంబేద్కర్ అవార్సు పురస్కారాలు అందజేశారు.



# ప్రపంచ మేధావి అంబేడ్కర్ అడుగుజాడల్లో యువత నడవాలి

కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేత్కర్ 135 వ జయంతి వేడుకలను మండల కేంద్రం కొల్లిపరలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు పూలమాలలు వేసారు.అదే విధంగా మండలంలోని మున్నంగి,తూములూరు, దావులూరు, అత్తోట.అన్నవరం గౌడపాలెం,దంతలూరు తదితర గ్రామాల్లో అంబేత్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు



అర్పించారు.ఇదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన అంబేత్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వల్లభాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేత్కర్ చిత్రపటానికి నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేత్కర్ అడుగుజాడల్లో యువత నడవాలని కొనియాడారు.ఆయా కార్యక్రమాలలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,నాయకులు అవుతు పోతిరెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,మంద్రు రాజు,కంచర్ల అమృతరాజు,పిల్లి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు : ఎంపీడీవో విజయలక్ష్మీ

**కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించటమే గ్రామసభల యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు.మంగళవారం అత్తలూరివారిపాలెం, దావులూరిపాలెం, కొల్లిపర,పిడపర్రు,తూములూరు,వల్లభాపురం గ్రామాలలో స్వర్ణాంధ్ర 2047 గ్రామసభలు నిర్వహించారు.గ్రామస్తులు పలు సమస్యలను గ్రామసభ ముందుకు తీసువచ్చారు.ఓర్పుగా విన్న



అధికారులు సమస్యలను అన్నింటిని నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా వల్లభాపురం గ్రామసభలో ఎంపీడీవో విజయలక్ష్మీ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో అందరం కలసి మెలసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామన్నారు,సమస్యలను సంభందిత శాఖలకు పంపించి వాటిని పరిష్కరించుకుందా మన్నారు.ఆయా కార్యక్రమాలలో దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,అవుతు పోతిరెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,కొండా కిషోర్‌రెడ్డి సంభంధిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్

## ప్రత్తిపాడులో రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి వేడుకలు.

**వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా భారత దేశ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిన మహనుభావుడు, భారత తొలి న్యాయశాఖ మంత్రి, విద్యావేత్త, భారతరత్న, డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ అని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం,మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అందరికి 135వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ జన్మదిన భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బలసాని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి, అందుకు దేవుడు మీద ఆధారపడొద్దు, ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు, ఏ కారణము లేకుండా నీపై విమర్శలు వస్తున్నాయి అంటే నువ్వు విజయం సాధించబోతున్నావని అర్థం అని చెప్పిన అంబేద్కర్ మాటలను గుర్తుచేస్తూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు.

స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ చిన్ననాటి నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూ అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబయి ఎల్ఫిన్ స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్, కొలంబియా విశ్వవిద్యాలయం, యూకే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి భారతీయుడిగా కీర్తి గడించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్ గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా, ముంబయి లా కళాశాల ప్రిన్సిపాల్ గా, ప్రొఫెసర్ గా డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయమన్నారు. స్వతంత్ర భారత తొలి కేబినెట్లో న్యాయశాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారని చెప్పారు. 1947 ఆగస్టు 29న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్ గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తిచేసి 1949 నవంబర్ 26 నాటికి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 1950 జనవరి 26 నుంచి అమలులోకి రావడం మనందరికీ తెలుసిందేనన్నారు. 1990లో మరణానంతరం భారతరత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేథో సంపత్తి అపారమని, భీమ్ జయంతి శుభ గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి బాబాసాహెబ్ అంటూ గౌరవంగా పిలువబడినట్లు గుర్తుచేశారు. సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి బహిష్కృత్ హితకరిని సభ అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారని వివరించారు. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి నిదర్శనమన్నారు. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణక్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను ఆర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తుందని, ముఖ్యంగా యువతకు ప్రేరణను నింపుతుందని చెప్పారు. నేటి సమాజంలో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువత పైన ఆధారపడి ఉందని నొక్కానించారు.కార్యక్రమంలో చల్ల హనుమంతు యాదవ్, పిల్లి మేరి , కొమ్మలపాటి రవికుమార్, బోరుగడ్డ రజిని, వంగా సీతారామిరెడ్డి, గందు నాగరాజు, గేరా పున్నారావు, కట్టా మేరిబాబు, విజయబాబు పెద్దిరెడ్డి సాంబరాజ్యం, కందుకూరు జ్యోతి, పాటిబండ్ల కవిత, కారసాల భవాని, వల్లూరి సుధాకర్, బుడంపాడు వెంకట్రావు తదితర వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయులు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్

**పెదనందిపాడు ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)** భారత రాజ్యాంగం ద్వారా సమ సమాజ స్థాపన కొరకు విశేష కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజలందరీ హృదయాల్లో చిరస్మరణీయులు గా నిలిచి ఉన్నారని ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. భారత రాజ్యాంగ



నిర్మాత, భారతరత్న,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం పెదనందిపాడు, పాత బస్టాండ్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శీలం అంకారావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అంటరానితనం, సామాజిక అసమానతలను రూపు మాపుట కొరకు అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలు, దళితులకు అనేక చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపుట కు విశేష కృషి చేశారని తెలిపారు. పత్తిపాడు నియోజకవర్గ ఎస్సి సెల్ కన్వీనర్ మేడిది సుధాకర్ మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక ఆసమానత లు తొలగి పోతాయి అని భావించి, చదువు చదివించు, అభివృద్ధి చెందు అని అంబేద్కర్ తెలిపారని, విద్యార్థులందరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు శీలం అంకారావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ జీవిత త్యాగ ఫలితమే భారతీయుల జీవన వికాసం అని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆటో, రిక్షా కార్మికులకు మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్ మేడిద సుధాకర్, గ్రామ పెద్దలు రావి శివ రామకృష్ణయ్య, దివి నాగరాజు, నన్నపనేని శ్రీనివాసరావు, తేలగతోటి రాజబాబు, మద్దిరా వెంకటేశ్వర్లు, కట్ట రవికుమార్, పుసులూరి పోతురాజు, లోవిందు రామారావు. ముకిరి మోహన్రావు, పాముల రాజమోహన్, తమలపాకుల సుబ్బారావు, ఆటో యూనియన్ నాయకులు రవి. రవి వర్మ. వెంకటేశ్వర్లు. సలోమాన్. కోటయ్య. నాయక్.రిక్షా కార్మికులు శ్రీను. అంకమ్మ. నాయక్ తదితరులు పాల్గొన్నారు...... అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం నాయకులు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు దోప్పలపూడి రమేష్ బాబు కొత్త వెంకట శివ రావుల ఆధ్వర్యంలో పలు ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంపని రామారావు. దేవరకొండ శ్రీనివాసరావు. ఫణిదపు భువనేశ్వరి. షేక్ షమీ. మర్రి లక్ష్మి. అన్నల దాసు ఆశీర్వాదం. కొర్రపాటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సాయి అన్నపూర్ణాలయంకు రూ.1,01.111 విరాళం అందజేత

**పెదనందిపాడు ఏప్రిల్ 14 (ప్రభాతవార్త)** పెదనందిపాడు సాయి మందిర్ వారు సాయి అన్నపూర్ణాలయంలో ప్రతి గురువారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదానానికి మండలంలోని పుసులూరు గ్రామానికి చెందిన మదమంచి సుబ్బారావు సుబ్బాయమ్మల గుర్తింపుగా ముది మనవడు మదమంచి యశ్వంత్ 1,01,111 రూపాయలు విరాళాన్ని. యశ్వంత్ తాత మదమంచి సాంబశివరావు ద్వారా మంగళవారం సాయి మందిర్ నిర్వహణ కమిటీ కార్యదర్శి అరవపల్లి రామ సుబ్బారావు. ఉపాధ్యక్షులు తడవర్తి సురేష్ బాబు. కొత్త శేషగిరిరావు. సకల వీరేంద్ర గుప్తాలకు అందజేశారు. ఈ సందర్భంగా సాయి మందిర్ నిర్వహణ కమిటీ వారు దాతను పట్టు శాలువా మెమొంటోతో ఘనంగా సత్కరించారు.



# పల్నాడు జిల్లా వార్త

## ఘనంగా ముగిసిన జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**వినుకొండ,ఏప్రిల్14,ప్రభాతవార్త:** మండలంలోని మదమంచిపాడు గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాళ్ళ పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు అత్యంత వైభవంగా ముగిశాయి. గత కొన్ని రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన ఈ పోటీలలో తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా జాతీయ స్థాయి నుండి మేలు రకం గిత్తలు పాల్గొని తమ పశువుల పట్ల ఉన్న మక్కువను ఇవి చాటి చెబుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నదాతలకు జంతు పోషణ అనేది ఒక గొప్ప కళ అని బిడ్డల వలె పశువులను సాకుతూ వాటిని జాతీయ స్థాయి వేదికలపై విజేతలుగా నిలబెట్టడం గర్వకారణమని ప్రశంసించారు. గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని కమిటీ



తమ బలాన్ని ప్రదర్శించాయి. పోటీల ముగింపు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి,డీసీసీబీ మక్కెన హాజరయ్యారు. గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేశారు. భారీ ఎత్తున తరలివచ్చిన రైతులు,గ్రామస్తుల మధ్య ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా గోనుగుంట్ల లీలావతి మాట్లాడుతూ ఎడ్ల పందేలు అనేవి కేవలం ఒక క్రీడ మాత్రమే కాదని అవి మన పూర్వీకుల నుండి వస్తున్న ఉమ్మడి సంస్కృతిలో అంతర్భాగమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి సంపదను పెంపొందించడంలో ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని రైతులకు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఎడ్ల బల ప్రదర్శనకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రైతుల్లో నూతనోత్సాహాన్ని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు,తిరుణాల కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. బహుమతులు అందుకున్న ఎడ్ల యజమానులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పశుపోషణ పట్ల ప్రభుత్వ పెద్దల నుంచి అందుతున్న ప్రోత్సాహం తమకు మరింత స్ఫూర్తి ఇస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ ఆలోచనలే దేశాన్ని ప్రపంచంలో మేటిగా నిలిపాయి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ప్రపంచం గర్వించే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతావనికి అందించిన మహనీయుడు, ప్రపంచమేధావి, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆయన బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు అంటరానితనం, కులవివక్షపై అంబేద్కర్ సాగించిన పోరాటమే సమసమాజ స్థాపనకు దోహదపడిందని ప్రత్తిపాటి చెప్పారు. ఆ మహనీయుడి ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా, ఆయన స్ఫూర్తితో



ఆలోచనలే మనదేశాన్ని అన్నిదేశాలకు మేటిగా నిలిపాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. తన నివాసం నుంచి స్వయంగా బైక్ నడుపుతూ, స్థానిక సంజీవనగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న ప్రత్తిపాటి, రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద, కళామందిర్ కూడళ్లలోని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించి, చివరిగా స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, బాబాసాహెబ్ చిత్రపటానికి నివాళులర్పించారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసిన ప్రత్తిపాటి.. ఎస్సీ సెల్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించి, ప్రజలకు అన్నవితరణ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఎన్టీఆర్, చంద్రబాబులు బడుగు, నాడు స్వర్గీయ ఎన్టీఆర్, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీనవర్గాలకు అన్నివిధాల అండగా నిలిచారని, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి పాటుపడ్డారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రామదేవి, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని విజయ్ సాయి, ఎస్సీ సెల్ నాయకులు పంగులూరి వెంగల రాయుడు, కుల్లి చిన్నబాబు, మైల గణేష్, గణేష్, కొప్పుల జ్యోతి రత్న బాబు, జున్ను చిన్ను, పిల్లి లెనిన్, మాణిక్యాలరావు, మాజీ కౌన్సిలర్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నరసరావుపేట,ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణ ప్రజల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చే చారిత్రాత్మక వల్లప చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శ్రీకారం చుట్టారు. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే వల్లప చెరువు దగ్గర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జి ఎస్ ఆర్ జె సి నిధులు రూ. 50 లక్షల పథకం కింద మరిన్ని భారీ నిధులను తీసుకువచ్చి, వల్లప చెరువును పూర్తిస్థాయిలో సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. నీటి భద్రత అనేది సాగునీటి సంఘాల మరియు ప్రతి పౌరుడి బాధ్యత అని, వనరులను కాపాడుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . ఈ





వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు. ఈ నిధులతో చెరువు కట్టను పటిష్టం చేయడంతో పాటు ప్రాథమిక మౌలిక వసతులను మెరుగుపరుస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన భవిష్యత్ ప్రణాళికను వివరించారు రాబోయే రోజుల్లో రిపేర్లు, రెన్యువేషన్, ( ఆర్ ఆర్ ఆర్ ) కార్యక్రమంలో ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి, పార్టీ సీనియర్ నాయకులు కపిలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా ,జల వనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశంజనసేనబీజేపీ కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళని ఆత్మహత్య నుండి కాపాడిన పోలీసులు

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యం లో ఉరివేసుకుని చనిపోయేందుకు ప్రయత్నించిన మహిళను మంగళవారం పోలీసులు కాపాడారు. పట్టణ శివారులోని వల్లపు చెరువు రోడ్డులో ఈ సంఘటన చోటు చేసుకుంది. తన భార్యతో వివాదం జరిగిందని, ఆవేశంలో తాను ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నం చేస్తుందనిపోలీసులకు ఫోన్ చేసి తన భార్యను కాపాడమని మహిళ భర్త తెలిపారు.సమాచారం అందిన వెంటనే స్పందించి సీఐ ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ కరిముల్లాను సంఘటనా స్థలానికి పంపారు.తలుపులు పగులగొట్టి మహిళను పోలీసుల రక్షించి కౌన్సిలింగ్ ఇచ్చారు.సమయ స్ఫూర్తితో వ్యవహరించి ఒక ప్రాణాన్ని కాపాడిన సిఐ ప్రభాకర్, హెచ్ సి కరిముల్లాను స్థానికులు అభినందించారు.



## డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన ఏఐబిఎస్ఎస్ నాయకులు

### సమస్యలు పరిష్కరించాలని చక్రినాయక్,డాక్టర్ రాంబాబునాయక్ వినతి

**వినుకొండ,ఏప్రిల్14,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రినాయక్,ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబునాయక్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు రాష్ట్ర డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌ను మంగళగిరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిశారు. రాష్ట్రంలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను





డిసీఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా కృషి చేస్తానని డిసీఎం పవన్‌కళ్యాణ్ తెలిపినట్లు రాంబాబునాయక్ తెలిపారు. ప్రధానంగా పవన్‌కళ్యాణ్‌కు తెలియజేసిన సమస్యలు తండాలో తాగునీటి సమస్యలు,తండాలకు సీసీ /బీటి రోడ్లు లేని సమస్యలు,తండాలను మండల కేంద్రంతో కలిపే వివిధ ఆర్‌అండ్‌బి రోడ్డు లేని సమస్యలు,తండాలో సరైన విద్యుత్ కనెక్షన్ లేని సమస్యలు,సెల్ టవర్,కమ్యూనికేషన్ సమస్యలు,సరైన వైద్య సదుపాయాలు లేని తండాల వివరాలు,ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్ట్ల భర్తీల గురించి,గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని,గిరిజన భవన్,కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు,ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇన్సెంటివ్ సబ్సిడీ మంజూరు చేయాలని,నర్సింహాపల్లి తండాకు నూతన సచివాలయ భవనము నిర్మాణం చేయడంతో పాటు మండలం హెడ్ క్వార్టర్స్‌ని బుక్కపట్నం నుంచి పుట్టపర్తి మండలంకు మార్చాలని,వీర జవాన్ మురళి నాయక్ తండ్రికి కారుణ్య నియామకం విషయం,జేఎన్‌టియు కాకినాడ లైబ్రరీ అధ్యాపకులు డాక్టర్ దొరస్వామి నాయక్ ప్రొఫెసర్ హోదా కల్పించడం వంటి తదితర సమస్యలపై సుమారు 40 నిముషాలు ఉప ముఖ్యమంత్రికి వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ బానోత్ చక్రి నాయక్,కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబు నాయక్,యూత్ ప్రెసిడెంట్ విష్ణు నాయక్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దొరస్వామి నాయక్,ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ జటావత్ బాలాజీ నాయక్,గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ నాగ నాయక్,స్టేట్ జాయింట్ సెక్రటరీ గోపాల్ నాయక్,ఎన్టీఆర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు

### అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా మంగళవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పిడుగురాళ్ల అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరావు



తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం దేశవ్యాప్తంగా అగ్నిప్రమాదంలో అమరులైన సిబ్బందికి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పట్టణ సీఐ వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. బుధవారం పెట్రోలు బంకు, గ్యాస్ గోడౌన్లు, షాపింగ్ మాల్స్ వద్ద అగ్ని ప్రమాద నివారణపై ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అగ్నిమాపక శాఖ స్టేషన్‌కు నూతన అగ్నిమాపక శకటం వచ్చినట్లు చెప్పారు.

## ప్రతీ మండలంలో మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### ఈనెల 17న వైసీపీ ఆధ్వర్యంలో రైతు ధర్నా : డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతీ మండలంలో ఒక మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 17వ తేదీన నరసరావుపేటలో రైతు ధర్నాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.స్థానిక గుంటూరు రోడ్డు వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు చిట్టా విజయభాస్కర్ రెడ్డి,





అన్నం పున్నారెడ్డి, కురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి వైసీపీ జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.రాష్ట్రంలో 12,35,000 ఎకరాల్లో మొక్కజొన్న పంట పండించడం జరిగిందని, పల్నాడు జిల్లాలో 53,739 హెక్టార్లలో పంట సాగు చేయడం జరిగిందన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతాంగంలో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంట క్వింటాకు రూ. 2400 లకు ఎంఎస్పి రేటు ప్రకటించిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రైతుల భవిష్యత్తు దళారుల చేతిలో పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల అధికార పార్టీకి చెందిన దళారీ వ్యవస్థ మొక్కజొన్న క్వింటా కు రూ.1600 1700 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు పంటలు కొనుగోలు చేసిందని రైతాంగం యావత్తు వైసీపీ ప్రభుత్వ సంతోషంగా ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంట క్వింటాకు రూ.2400 లకు ఎంఎస్పి రేటు ప్రకటించినా ఇప్పటివరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, అధికార పార్టీకి అనుకూలమైన దళారుల చేత క్వింటా రూ.1600 కొనుగోలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇదేవిధంగా శనగలు, మినుములు తదితర పంటలకు కూడా ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయలేదని, కేవలం రూ. 3000 కోట్ల ధరల స్థిరీకరణ నిధికి ఏర్పాటు చేసిన రైతు నష్టపోయేవాడు కాదన్నారు. తక్షణమే ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, మొక్కజొన్నపంట కొనుగోలు కేంద్రాలను, మండలానికి ఒక కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ఈనెల 17వ తేదీ నరసరావుపేట కేంద్రంలో వైసీపీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరు అవుతారన్నారు.రైతాంగం యావత్తు పార్టీలకు అతీతంగా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్, రఘురామ్ నగర్ కార్యాలయంలో మంగళవారం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించి ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు. ఈసందర్భంగా కన్నా మాట్లాడుతూ,రాజ్యాంగ నిర్మాత, మహా మేధావి, రాజ్యాధికారం కోసం అంకితభావంతో కృషి చేస్తోందన్నారు. కె.ఆర్. నారాయణను రాష్ట్రపతిగా, బాలయోగిని లోక్‌సభభ స్పీకర్‌గా, మహేంద్రనాథ్ ఆర్థికశాఖ మంత్రిగా, కాకి మాధవరావుని ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా, ప్రతిభాభారతి ని శాసనసభ స్పీకర్‌గా నియమించడం జరిగిందని కన్నా గుర్తుచేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ 42 సిఫార్సులను యధాతథంగా ఆమోదించామని, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధానికి, కేసుల సత్వర



దార్శనికుడు, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని, గొప్ప ప్రజాస్వామ్యాన్ని అందించిన జాతిరత్నం డా.బి.ఆర్. అంబేద్కర్ అని అనానన్నరు. మహారాష్ట్ర, రత్నగిరి జిల్లా, అంబవాడ గ్రామంలో 1891 ఏప్రిల్ 14న జన్మించారు.కుల వివక్ష, అస్పృశ్యత, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడారని, ప్రజలందరికీ సామాజిక న్యాయం అందాలన్నదే అంబేద్కర్ ఆశయం అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయాల బాటలో తెలుగుదేశంపార్టీ:తెలుగుదేశం పార్టీ నిర్మాణంలోనే అంబేద్కర్ ఆశయాల సాధన ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు బి.ఆర్. అంబేద్కర్ తనకు ఆదర్శం అని చాటి చెప్పారన్నారు. "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు" అనే ఎన్టీఆర్ ప్రబోధం అంబేద్కర్ స్ఫూర్తి నుండి వచ్చిందే అనినేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ గా ఎన్టీఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించారన్నారు. పార్లమెంటు హాల్లో డా.అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి గౌరవించారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలకు పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులు, 23 స్పెషల్ కోర్టులను మంజూరు చేసిందన్నారు

దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దళిత ఉద్యోగులకు ప్రమోషన్లు, సక్రమంగా సబ్ ప్లాన్ నిధుల వినియోగం, దళిత కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పన, సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి అనేక చర్యలను చేపట్టిందన్నారు.

రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ సేవలు అందరికీ గుర్తుండేలా తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని అమరావతిలో 125 అడుగుల విగ్రహ నిర్మాణం చేపట్టింది. కానీ, అమరావతిలో 15 ఎకరాల విస్తీర్ణంలో "డా బి. ఆర్. అంబేద్కర్ స్మృతివనాన్ని జగన్ రెడ్డి జగన్‌రెడ్డి నాశనం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ, పట్టణ, వార్డు, మండల, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూజెండ్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నూజెండ్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో బిజెపి నేత కట్టా సుబ్బారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కట్టా సుబ్బారావు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ వలన అన్ని వర్గాలకు రాజ్యాధికారం దక్కిందనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో అంబేడ్కర్ 135వ జయంతి

చిలకలూరిపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి విడదల రజిని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయసాధన కోసం వైసిపి పనిచేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం విడదల రజిని గారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు..పట్టణం లోని ఎన్ఆర్‌టి సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వీయగణన ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు అవ్వాలి : ఎంపీడీవో

**యడ్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీడీఓ హేమలతాదేవి మాట్లాడుతూ..గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని, చెత్తను ఎక్కడపడితే అక్కడ



వేయకుండా సహకరించాలని కోరారు. అదేవిధంగా ఏప్రిల్ 16 నుండి ప్రారంభం కానున్న జనాభా లెక్కల సేకరణ గురించి వివరిస్తూ.. చదువుకున్న యువతీ యువకులు స్వీయ గణన ప్రక్రియలో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## అంబేద్కర్ సేవలు ఆదర్శనీయం



**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత,తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు ఆదర్శనీయమని జనసేన పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ అన్నారు.మంగళవారం భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తాలూకా సెంటరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గరికపాటి గిరిధర్,మెండు సుబ్బారావు,దేవగిరి శంకర్,పరిశా రాజు,దేవరపల్లి గురు బ్రహ్మ,షేక్ అక్రమ్,తోట లంకేష్,అల్లంశెట్టి గోవర్ధన్,భూపతి కోటి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించటం వలన ప్రాణాలకు రక్షణ



**నిజాంపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మోటార్ వాహనాలను నడిపేవారు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని అడవులదీవి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మంగళవారం అడవులదీవి సెంటర్లో శిరో రక్ష- ప్రాణ రక్ష కార్యక్రమంలో భాగంగా వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 15 నుంచి హెల్మెట్ ధరించనటువంటి వాహనదారులకు నో హెల్మెట్- నో పెట్రోల్ కార్యక్రమం అమలు చేస్తామన్నారు. హెల్మెట్ ధరించటం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం ఉండదన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకోవాలి

**బాపట్ల.ఏప్రిల్ 14: ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ హక్కుల కోసం పోరాడిన ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈటిసి సమావేశ మందిరంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చరిత్రపై రూపొందించిన కరపత్రాలను విడుదల చేయడంతో పాటు, 94 మంది లబ్ధిదారులకు



రూ.1.22 కోట్ల విలువైన యూనిట్లను పంపిణీ చేశారు.

**యువతకు దిక్సూచి అంబేద్కర్**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి యువత అంబేద్కర్ మాదిరిగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన స్ఫూర్తితో జిల్లాలో ప్రతి నెలా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని సందర్శిస్తామన్నారు.ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేస్తామన్నారు. ఐఏఎస్ పరీక్ష కోసం ముంబై వెళ్ళినప్పుడు అంబేద్కర్ సమాధిని దర్శించుకున్నానని, ఆ ప్రాంతం ఒక ఆధ్యాత్మిక దేవాలయంలా అనిపించిందని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ కేవలం కొన్ని వర్గాలకే పరిమితం కాదని, ఆయన ప్రపంచ నాయకుడన్నారు.

**రక్షణే పోలీసుల బాధ్యత: ఎస్పీ ఉమామహేశ్వర్**

జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూసమానత్వం, స్వేచ్ఛను రాజ్యాంగం ద్వారా కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల రక్షణ పోలీసుల బాధ్యతని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ ఆశయాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కోసం ఖిమ్మైత్రిఖి కార్యక్రమాన్ని, అధికారులతో కలిసి పల్లె నిద్రఖిను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూసామాజిక అంతరాలను తొలగించడానికి ఓటు హక్కు కల్పించి, సమానత్వానికి అంబేద్కర్ పునాది వేశారన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, త్వరలోనే మహిళలు చట్టసభల్లోకి వెళ్లే అవకాశాలు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఘనంగా నివాళులు**

బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతోనే నేడు నాయకులు పాలన సాగిస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజదిబోరా, శిక్షణ అధికారి బి. శృతి, ఏఎస్డబ్ల్యూ సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు చార్వాక, వందనం, బుజ్జి, రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణభట్టు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలి

### వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** సమ సమాజ స్థాపనలో భాగంగా భారతదేశ ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు.మంగళవారం భట్టి ప్రోలు మండలంలోని వెల్లటూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించి అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు.సంఘ సంస్కర్తగా ప్రజాతంత్రవాదిగా భారత రాజ్యాంగ నిర్మాతగా బిఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు నీలా సందీప్,అంబటి వంశీ,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాస్ కుమార్,వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి,ఎంపిటిసి వాకా వెంకటనారాయణ,కాట్రగడ్డ నాగ మల్లేశ్వరరావు,డి.రామస్వామి,చీకటి శ్రీనివాసరావు,పి.రాజశేఖర్,పమిడిముక్కల సాంబశివరావు,గొట్టిపాటి కృష్ణారావు,సుంకర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పెదపులివర్రులో..**

సామాజిక అడ్డంకులు ఎదుర్కొంటూ అక్షరాన్ని ఆయుధంగా మలచుకొని దేశ నిర్మాణంలో అంబేద్కర్ ప్రధాన భూమికను పోషించారని భట్టి ప్రోలు ఎంపిపి దావూరి వెంకట లలితకుమారి అన్నారు.మండలంలోని పెదపులివర్రులో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన నిబంధనల ప్రకారం దళితులు విద్యారంగంలో రాణిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జి.బాబూరావు, డి.సుధీర్, పి.రవి,అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరించాలి..**

రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.భట్టి ప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధించు,సమీకరించు,పోరాడు అనే సిద్ధాంతాన్ని అంబేద్కర్ నిర్దేశించారని చెప్పారు.సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ కారకులయ్యారన్నారు.ప్రపంచ దేశాలు సైతం భారత రాజ్యాంగాన్ని ఆదర్శవంతంగా తీసుకుంటున్నాయని సాయిబాబా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కంభం సుధీర్,డొక్కు శ్రీనివాసరావు, ఎస్.బాబూరావు,బడుగు సాంబశివుడు,నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.భట్టి ప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉపసర్పంచ్ బూర్లె రామప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరాలు లేని సమాజం కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ సేవలు అభినందనీయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జి.దేవదాసు, కె.శశి,జి.నవీన్,పి.మార్క్,ఎ.దినేష్ ,జి.వేణు,కె.విక్టర్‌రవి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేడుకలు

బాపట్ల, ఏప్రిల్ 14. తర్వాత వార్త ప్రతినిధి:భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆయన స్వయంగా మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

**చట్టం ముందు అందరూ సమానమే..**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమానత్వం లేని సమాజంలో అణగారిన వర్గాల కోసం, మహిళలు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. "రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ అనే పునాదులపైనే నేటి సమాజం నిలబడింది. చట్టం ముందు అందరూ సమానమే అనే భావనతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోంది" అని ఆయన స్పష్టం చేశారు.

**విద్యే మార్పునకు మూలం**

అంబేద్కర్ నమ్మిన విధంగా.. విద్య అనే జ్ఞానం ద్వారానే వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగు వస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ కోసం చట్టాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని, బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను కాపాడుతున్నామని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు.

**విగ్రహానికి పూలమాలలు**

అంతకుముందు, బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం ఫ్లైఓవర్



సమీపంలో ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్, జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఐఏఎస్ మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎస్పీ నివాళులర్పించారు.

**హాజరైన ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో బాపట్ల, సీసీఎస్ డీఎస్పీలు సిహెచ్. చంద్రమౌళి, పి.జగదీష్ నాయక్, అడ్మిన్ ఆర్.ఐ షేక్ మోలుద్దీన్, సీఐలు బి.నారాయణ, ఎం.రాంబాబు, వి.సూర్యనారాయణ, కె.శ్రీనివాసరావు, ఆర్.రాంబాబు, పి.ప్రభాకర్, బి.హరికృష్ణ మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల హక్కుల సాధనకు మార్గం చూపిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ : మోపిదేవి శ్రీనివాసరావు

రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరుపుకోవడంలో ఓ ప్రత్యేకత ఉంటుందని ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ రాజకీయ వేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించే హక్కును రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించారని చెప్పారు.అంబేద్కర్ చూపిన బాటలో పయనిస్తేనే ఎవరికైనా శ్రేయస్కరమని స్పష్టం చేశారు.కుల,మతాల కతీతంగా అందరూ సమానంగా ఉండాలనేదే





అంబేద్కర్ చూపిన సరైన మార్గమని ఆయన తెలిపారు.అణగారిన వర్గం అందరితో సమానంగా ముందుకు సాగుతున్నారంటే రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ రాజ్యాంగమే కారణమన్నారు.బ్రిటీష్ పాలనలో బానిసత్వంతో మగ్గుతున్న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్,బాబూ జగజ్జీవన్‌రామ్,మహాత్మాగాంధీ,నెహ్రూ వంటి మహోన్నత వ్యక్తులే కారకులయ్యారని శ్రీనివాసరావు గుర్తు చేశారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితులకే పరిమితం కాదన్నారు.సమాజంలో శాంతి మార్గంలో పోరాడుతూ హక్కులు సాధించుకోవచ్చని చెప్పారు.విద్యావంతుడైతే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చారని తెలిపారు.అమరావతిలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్తితే అధికార దాహంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అధికారులు,అధికార పాలకులే కాలరాస్తున్నారని తేటతెల్లమైందని శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు.పేదవాడు పోలీస్ స్టేషన్,ఎమ్మార్వో,కలెక్టర్ కార్యాలయాల వద్దకు వెళ్ళినా న్యాయం జరగని పరిస్థితులు ఏర్పడటం దురదృష్టకరమన్నారు.ఎవరైతే అధికారంలో ఉంటారో వారికే అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు.ఇటువంటి పరిస్థితులు ఇలా కొనసాగితే బిఆర్ అంబేద్కర్ లిఖించిన భారత రాజ్యాంగానికి విలువ ఉండదన్నారు.హక్కులను కాపాడుకోవాలని,మనకు రావాల్సిన వాటాను మనం తెచ్చుకోవాలని,పిల్లల చదువు కోసం,పేదల సంక్షేమానికి అవసరమైన హక్కులను సాధించుకోవాలని మోపిదేవి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌతికంగా లేనప్పటికీ అందరి మనసులో చిరస్థాయిగా నిలిచే ఉంటారని చెప్పారు.ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించుకునేందుకు కారకులైన బేతపూడి కోటేశ్వరరావు,కంచర్ల సజ్జనరావు,బి.శ్రీనివాసరావు,వెంకటేశ్వరరావు,శొంఠి శ్రీనివాసరావు,బెల్లంకొండ బలరాం,గుడ్డికాయలంక సర్పంచ్ శ్రీనివాసరావు, అంబటి నాగేశ్వరరావు,బాలకృష్ణలకు అభినందనలు తెలిపారు. సీనియర్ రాజకీయ నాయకుడు బేతపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించడం అభినందనీయమన్నారు.అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం,జైభీమ్,జోహార్ బిఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు.సభలో తొలుత అంబేద్కర్ చిత్రపటానికి మోపిదేవి శ్రీనివాసరావు పూలమాలలు వేశారు.అనంతరం పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద గల అంద్కేర్ విగ్రహం వద్దకు ర్యాలీగా చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆ తరువాత 15వ వార్డు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో దేవగిరి సాంబయ్య,రెడ్డి శంకర్, మోపిదేవి అనుచరవర్గంతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

### అమరవీరులకు స్మృతి కవాతునివారణ చర్యలపై అవగాహన

**బాపట్ల.ఏప్రిల్ 14:,ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా




ప్రారంభమయ్యాయి. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో జిల్లా అగ్నిమాపక అధికారి కె. వినయ్ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వారోత్సవాల్లో మొదటి రోజైన మంగళవారం విధుల నిర్వహణలో ప్రాణాలర్పించిన అగ్ని అమరవీరులకు స్మృతి కవాతు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి వినయ్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అప్రమత్తతను వివరిస్తూ రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రాబోయే ఏడు రోజుల పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో, వాణిజ్య సముదాయాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తామన్నారు. ప్రజలకు అగ్నిమాపక దళం వినియోగించే అత్యాధునిక రెస్క్యూ పరికరాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు, ప్రజలు ఈ స్టాల్‌ను సందర్శించి అగ్నిమాపక యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల కేంద్ర అధికారి జి. రామ సిద్ధార్థ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : పీటా నాగమోహన్‌కృష్ణ



**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ మేధావుల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజవకర్గ సమన్వయకర్త పీటా మోహన్‌కృష్ణ అన్నారు.మంగళవారం రేపల్లె తాలూకా సెంటరులో,16వ వార్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 135వ జయంతి జరుపుకోవడం విశేషమన్నారు.సాంఘిక,రాజకీయ రంగాలలో ప్రజల సంక్షేమానికి అవసరమైన విధానాలను రాజ్యాంగంలో పొందుపర్చారని చెప్పారు.ప్రపంచ దేశాలలో పోటీపడుతున్నామంటే అంబేద్కర్ రాజ్యాంగం రూపంలో లిఖించిన పునాది అందుకు కారణమని నాగమోహన్‌కృష్ణ స్పష్టం చేశారు.సర్వ మతాల ప్రజలు అందరూ సమానమేనని చాటిచెప్పిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్ స్వేచ్ఛ,సమానత్వం,న్యాయం అనే విలువలను సమాజానికి అందించి చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు.విద్యతోనే ప్రతి వ్యక్తిలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారని ఆయన తెలిపారు.కోట్లాది మంది అణగారిన వర్గాల హృదయంలో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించిన మహనుభావుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతీయులకు రక్షాకవచంలా మారిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షుడు కరేటి శేషగిరిరావు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిమటా బాలాజీ,రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షురాలు చందోలు నాగలక్ష్మి,15వ వార్డు కన్వీనర్ ఆలూరు ప్రతాప్,16వ వార్డు కన్వీనర్ మేరుగ వసంతరావు,18వ వార్డు కన్వీనర్ దున్న రాంబాబు,19వ వార్డు కన్వీనర్ ప్రభు కిరణ్,20వ వార్డు కన్వీనర్ రమేష్,వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కర్లపాలెం: ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రమైన కర్లపాలెంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ సేవా సమాజం ఆధ్వర్యంలో స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు మిన్నంటాయి.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను స్మరిస్తూ ఖిఅంబేద్కర్ అమర్ రహేఖి అంటూ చేసిన నినాదాలు హోరెత్తాయి. అనంతరం భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమాజం గౌరవ అధ్యక్షుడు మందపాటి పరమానంద కుమార్, అధ్యక్షుడు ధనుంజై, గుడిపూడి జక్రయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు కేర్ మినిస్ట్రీస్ అధ్యక్షులు మోపర్తి జాన్, మాజీ ఎంపీటీసీ ఆమోస్, సలగల ధర్మేంద్ర, గోన పాల్, కత్తి దానియేలు, యాళ్లవుల ఏడుకొండలు, బాలాజీ రెడ్డి, పందర బోయిన సుబ్బారావు, పేరాల వెంకట సురేష్, ఇస్సాకు, రాజేష్, పద్మారావు, ముసలయ్య తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు అంజలి ఘటించారు.

## పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ : తూనుగుంట్ల సాయిబాబా

**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ భట్టి ప్రోలులో రూ.61 లక్షలతో నిర్మించిన అన్న క్యాంటీన్‌ను బుధవారం ఉదయం 11.30 గంటలకు మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు లాంఛనంగా ప్రారంభిస్తారని చెప్పారు.ఇప్పటికే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 207 అన్న క్యాంటీన్లు ఉన్నాయని ఈ నెల 15వ తేదీ ప్రారంభంకానున్న 62 అన్న క్యాంటీన్లతో కలిపి వాటి సంఖ్య 269కి చేరుతుందని సాయిబాబా వివరించారు.నిరంతరం ప్రజల సంక్షేమాన్ని ఆశించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ ఫలితంగా నగరాలు,పట్టణాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు.రూ.5కే రుచికరమైన టిఫిన్,భోజనం అందుతుందని తెలిపారు.రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లలో ఇప్పటి వరకు 8.80 కోట్ల మంది భోజనం చేశారంటే అన్న క్యాంటీన్లకు లభిస్తున్న ఆదరణ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.అన్న క్యాంటీన్లలో భోజనాల కోసం రోజుకు రూ.54 లక్షల వ్యయమవుతున్నదని తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.243 కోట్లు వ్యయం చేసిందన్నారు.నూతనంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్లపై సబ్సిడీ కింద రూ.58 కోట్లు ఖర్చుకాగలదన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారమైనప్పటికీ ప్రజల ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని సాయిబాబా వివరించారు.వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్య క్రమానికి ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వ శాఖల సిబ్బంది హాజరుకావాలని ఆయన కోరారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 14: ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే నేడు అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ) కర్రి శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్‌కు నివాళులు అర్పించారు.

# ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెస్సెస్ భవన్ నుంచి ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ సెంటర్ లో ఉన్న



అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ళ చిరంజీవి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. టీడీపీ హయంలో దేశంలోనే మొట్టమొదటి సారిగా ఎస్సీ, ఎస్టీ, కమీషన్ ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు, దళితుల కేసుల సత్వర పరిష్కారానికి మొబైల్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోని నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ప్రధాన కార్యదర్శి లు షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ ల డైరెక్టర్ లు తోట పార్ధసారథి, బత్తుల హరిదాసు, ఆరుద్ర భూలక్ష్మి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, గోవాడ దుర్గారావు, పేరం ఏడుకొండలు, నల్లగొండ పరమేశ్వరరావు, కట్టెపోగు ఉదయభాస్కర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సమాజాన్ని చైతన్యవంతం చేసే మాధ్యమం సినిమా

## తహశీల్దార్ గోపాలకృష్ణ

**తెనాలి టౌన్ ఏప్రిల్14(ప్రభాతవార్త):** సమాజాన్ని చైతన్యవంతం చేసే మాధ్యమం సినిమా అని తెనాలి మండల తహసీల్దార్ కెవి.గోపాల కృష్ణ పేర్కొన్నారు.కళలకు కణాచి యువ కళాకారులకు ప్రోత్సహిస్తున్నారు. తెనాలి ప్రాంతం నుంచి యువ కళాకారులు సినీరంగం లో ఎదగాలన్నారు. తెనాలి కల్చరల్ ఫిలిం సొసైటీ ప్రధాన కార్యదర్శి, సంగీత దర్శకుడు, సీనియర్



తెనాలిలో యువదర్శకులు మణి వరన్ చింతా, నరేష్ దోనె లు సినిమారంగంలో రాణించాలని ఆకాంక్షించారు. స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మంగళవారం శ్రీ శ్రీ మీడియా బ్యానర్ పై మునిపల్లి శ్రీకాంత్, భూక్యా కుమార్ నాయక్ లు నిర్మాతలుగా ప్రొడక్షన్ నెంబర్ వన్ చలనచిత్ర ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధి గా పాల్గొన్న తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్.డి.సి ద్వారా చిత్ర నిర్మాణాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. తెనాలి కళాఖ్యాతిని ఈ చిత్రం ద్వారా చేయాలన్నారు. సందేశాత్మక కథనంతో సాగే ఈ చిత్రం విజయం సాధిస్తుందని అన్నారు. డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ, తెనాలి ప్రాంత కళాకారుల విశిష్టతను చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ చిత్ర నిర్మాణాలకు అనువైన ప్రాంతమని చెప్పారు. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు సంఘం తరపున జర్నలిస్ట్ బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ, సినిమా ఆర్థిక పరమైన విజయంతో పాటు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకోవాలి అభిప్రాయపడ్డారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాది బేతాళ ప్రభాకర్ మాట్లాడుతూ సినిమా పవర్ ఫుల్ వెపన్ అని సమాజం లో సినిమా ప్రభావం ఉంటుందని వ్యాపార ధోరణిలో కాకుండా మంచి సందేశాత్మకంగా రూపొందించడం అభినందనీయం అన్నారు. డాక్టర్ కారుమంచి రవికుమార్, జర్నలిస్ట్ సునీల్ సందీప్, సినీ నిర్మాత, కథానాయకుడు రఘు, రాష్ట్ర బుద్ధిస్ట్ సంఘం వైస్ ప్రెసిడెంట్ అశోక్, దర్శకుడు కనపర్తి రత్నాకర్, మధుకర్ లు చిత్ర యూనిట్ కు అభినందనలు తెలిపారు. అనంతరం నటీనటులపై తహశీల్దార్ క్లాప్ కొట్టి గౌరవ దర్శకత్వం వహించారు. పవని ప్రియాంక కెమెరా పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నటీనటులు పాల్గొన్నారు.

## లావు వెంకటేశ్వర్లు కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్

# తెలుగు రాష్ట్రాల 10 వ ఆహ్వాన నాటికల పోటీలను జయప్రదం చేయండి.

**పెదనందిపాడు ఏప్రియల్ 14,(ప్రభాతవార్త)** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం వరగాని గ్రామంలో ఈ నెల 16వ తారీకు నుండి 20 వ తారీకు వరకు ఐదు రోజులపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి వారి సౌజన్యంతో, లావు వెంకటేశ్వర్లు కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ తెలుగు రాష్ట్రాల



పదవ ఆహ్వాన నాటిక పోటీలను జయప్రదం చేయాలని కళాపరిషత్ గౌరవాధ్యక్షులు ముద్దన రాఘవయ్య, అధ్యక్షులు పోపూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాంబశివరావు లు మంగళవారం పెదనందిపాడు లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు నిర్వహించే నాటికల పోటీలు ఈ సంవత్సరం పదవ ప్రదర్శన పోటీలు సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన 16 నాటికలు ఈ పోటీలలో ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా కీ.శే పోపూరి విజయలక్ష్మి మహిళా చైతన్య పురస్కారం ప్రముఖ రంగస్థల నటిమణి ఆలపాటి లక్ష్మి కు, పోపూరి వీరయ్య చౌదరి స్మారక పురస్కారం సీనియర్ నాటక రచయిత, దర్శకుడు కే. ఎస్.టి సాయి కు, రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారిస్ పురస్కారం ఝాన్సీ ప్రేమానంద్ కు, మన ఊరి ప్రతిభావంతులు పురస్కారం టీవీ విశ్లేషకులు కందుల రమేష్ కు అందజేయడానికి కమిటీ నిర్ణయించిందని తెలిపారు. నాటకం అంటే మూడు అక్షరాల పదం మాత్రమే కాదు, మామూలు మనిషిని మహనీయునిగా, మహనీయుడిని మహాత్మునిగా తీర్చిదిద్ది, సమాజ అస్తిత్వ బాధ్యత నాదేనంటూ, రాసిచ్చిన హామీ పత్రమే నాటకమని చెప్పారు. 1929 లో ఆంధ్ర నాటక కళాపరిషత్ తెనాలిలో ఆవిర్భావం నుండి నేటి వరకు సాంఘిక నాటక రంగాన్ని పోషించడం లో పరిషత్తులదే ప్రధాన పాత్ర అనటంలో సందేహం లేదన్నారు. ఆ ప్రేరణతో లావు వెంకటేశ్వర్లు కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలే కళాపోషకులుగా ప్రాధాన్యతను చాటుకోవడంతోపాటు ఆర్థిక, హార్దిక సహకారాలతో వరగాని కళాపరిషత్ దిగ్విజయంగా నేడు దశమ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిందన్నారు. విశేషంగా సహాయ సహకారాలు అందించిన తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం వేదిక అధ్యక్షులు యడ్లపాడు కు చెందిన ముత్తవరపు సురేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోటీలలో పాల్గొనే ప్రతి నాటికకు 25,000 రూపాయల పారితోషకం ఉంటుందని, ప్రతి కళాకారునికి ప్రత్యేక గిఫ్ట్ అందించబడుతుందని, వీటితోపాటు ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, జ్యూరీ బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలిపారు. ఈ నాటక పోటీలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి నాటికలు ప్రదర్శించ పడతాయని చెప్పారు. ప్రజలు, ప్రేక్షక మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శనలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. 16వ తేదీ కళానికేతన్ ఈరన్నపాలెం వారి దీపం కింద చీకటి నాటిక. స్వర్ణ సూర్య డ్రామా లవర్స్ హైదరాబాదు వారి స్త్రీ మాత్రే నమః నాటిక. భూమిక సాంస్కృతిక సంస్థ జాలాది వారి కూర్మావతారం నాటిక. 17వ తేదీ విజయవాడ సాంస్కృతిక సమితి విజయవాడ వారి మమ్మల్ని బ్రతకనివ్వండి నాటిక. మానవతా ఎడ్లపాడు వారి బావా ఎప్పుడు వచ్చితీవు నాటిక. వి వి కే క్రియేషన్ కాకినాడ వారి కన్నీటి విలువ ఎంత నాటిక. 18వ తేదీ గోవాడ క్రియేషన్



హైదరాబాద్ వారి అమ్మ చెక్కిన బొమ్మ నాటిక. హర్ష క్రియేషన్ విజయవాడ వారి చెరిగిపోని చిరునామా నాటిక. మలిరెడ్డి బాబీ మెమోరియల్ ఆర్ట్స్ భోగాపురం (పిఠాపురం) వారి ఇదేనా ధర్మం ఇదేనా ధర్మం నాటిక. 19 తేదీ చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి అ(సత్యం) నాటిక. అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇది అతని సంతకం నాటిక. శ్రీ రమణ కళానిలయం గుంటూరు వారి మాతృత్వం నాటిక. శ్రీ విశ్వ కళాచైతన్య వేదిక గుంటూరు వారి సూక్తం నాటిక. 20వ తేదీ పి . బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల. యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి ధర్మో రక్షితి నాటిక. మానవతా ఎడ్లపాడు వారి అందరూ మంచివారే... కానీ నాటిక. ఉషోదయ కళానికేతన్ కట్టపాడు వారి మంచి మనసులు ప్రత్యేక ప్రదర్శన నాటిక. ప్రదర్శించబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకం

వేమూరు ఏప్రియల్ 13 (ప్రభాతవార్త) : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం వేమూరులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. దేశానికి ఆయన చేఇసన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని గుర్తు చేశారు. అదే విధంగా వేమూరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నేత రాజ సుందరబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమూరు మండల అంబేద్కర్ యువజన సంఘాల సమైఖ్య ఆధ్వర్యంలో వేమూరు, జంపని, చంపాడు, వరహాపురం, కుచ్చెళ్ళపాడు, చదలవాడ, రావికంపాడు, అబ్బనగూడవల్లి, కోడిప్రర్రు, చావలి, పెరవలి



గ్రామాల గుండా ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వేమూరులో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సాయంత్రం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అంబేద్కర్ యూత్ సభ్యులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో జైభీం సమూహం సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వం,



సామాజిక న్యాయం మార్గంలో కూటమి ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా అంబేద్కర్ కలలను సాకారం చేయడమే లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జై భీం సమూహం సభ్యులు జంగా రాజేష్, శామ్యూల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, కత్తుల రవికిరణ్, తోటకూర నరేష్, ఎద్దు సోంబాబు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.

# దేశానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యావత్ భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో జైభీం సమూహం సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి,



మన దేశానికి సరిపోయే అత్యుత్తమ రాజ్యాంగాన్ని ఆయన రూపొందించారన్నారు. అంటరాని తనాన్ని రూపుమాపి, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే పునాదులపై మన ప్రజాస్వామ్యాన్ని నిర్మించారని అన్నారు. మహిళలకు ఆస్థి హక్కు, ఓటు హక్కు, సమాన అవకాశాలు కల్పించడంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, చింతలపూడి మురళీకృష్ణ, షేక్ నాజర్, షేక్ మౌలాలి, షేక్ మహమ్మద్(మాము), గేరా సంజీవ్, పీర్‌సాహెబ్, మంద్రు అనిత తదితరులున్నారు.

# ప్రపంచమేధావి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## -పౌరహక్కుల సంఘం నాయకుడు డాక్టర్ రాజారావు

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పౌరహక్కుల సంఘం కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు అన్నారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ



అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకుడు జివస్ రాయెల్, కులనిర్మూలనాపోరాట సమితి నాయకుడు తోడేటి శ్రీనివాస్, అంబేద్కర్ వాది సుబాని, దాసరి పరిశుద్ధరావు, మూకిరి సునీల్, బేతాళ ప్రకాష్, బొలగాని వెంకటేశ్వర్లు, కట్టా రమేష్, బిళ్ళా హేమంత్‌కుమార్, గేరా రవి, భాస్కర్, శాంతిరాజు, తదితరులున్నారు.

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ అనుసరణీయం

## -మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని మాజీ



ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫొటోలలో అంబేద్కర్ జీవితం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. నిరంతరం గ్రంథపఠనం వల్లే అంబేద్కర్ పరిపూర్ణమైన జ్ఞానాన్ని పొందారన్నారు. నేటి యువత కూడా పుస్తకాలను చదవడం ద్వారా పరిపూర్ణమైన జ్ఞానాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవిత చరిత్రను చదవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. రాజ్యాంగాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్‌లోని తెలుసుకోవాలనే జిజ్ఞాసను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉదయభాస్కర్, ప్రధానకార్యదర్శి జాన్‌బాబు, రాష్ట్ర కమిటి సభ్యులు జీ.వెంకటరావు, టిఆర్ రమేష్, చాందిని, అనూరాధ, స్వాతి, ధనుంజయరెడ్డి, ఏలియా, సుభాని తదితరులున్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ బి.అశోక్‌కుమార్ తెలిపారు. పొన్నూరు టౌన్ సెక్షన్ పరిధిలో, నిడుబ్రోలు, కాబిన్‌పేట ఫీడర్‌లో మరమ్మత్తులు అనగా పాత కండక్టర్ స్థానంలో కొత్త కండక్టర్‌ను వేయడం వల్ల నార్త్ కాబిన్‌పేట ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 11కెవి కాబిన్‌పేట, ఫీడర్ పరిధిలో కొండముది, నార్త్ కాబిన్‌పేట, తదితర ఏరియాలు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాలను గుర్తించి సహకరించాలని కోరారు.

# అగ్నిప్రమాదాల నివారణ అందరి కర్తవ్యం

## రేపల్లె ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు

రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:జాతీయ అగ్నిమాపక దినోత్సవం నుండి వారోత్సవాలను నిర్వహిస్తూ అగ్నిప్రమాదాల పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని రేపల్లె అగ్నిమాపక శాఖ అధికారి యార్లగడ్డ వెంకటేశ్వరరావు అదే విధంగా బహుళ అంతస్తులలో నివసించేవారిని దృష్టిలో ఉంచుకుని అవగాహన సదస్సుల నిర్వహణ, విద్యాసంస్థలలో, ఎల్‌పిజి గోడౌన్స్, ఆయిల్ ఫర్మ్ లలో, వైద్యశాలల్లో, అన్ని వర్గాల ప్రజలకు ఫైర్ సేఫ్టీపై వర్క్‌షాప్



తెలిపారు. మంగళవారం పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక శాఖ సిబ్బందికి నివాళులర్పించి గౌరవ సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగిమాపక శాఖ అధికారి వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1944వ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ ముంబై ఓడరేవులోని విక్టోరియా డాక్ యార్డులో జరిగిన అగ్నిప్రమాద సంఘటనను దృష్టిలో ఉంచుకుని జాతీయ అగ్నిమాపక దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. నాటి సంఘటనలో విధి నిర్వహణలోని అధికారులు, సిబ్బంది, ప్రజలలో 66 మంది మృతి చెందగా 87 మంది తీవ్రంగా గాయపడ్డారని ఆయన వివరించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అనుసరించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తున్నామని చెప్పారు. బహిరంగ, కూడలి ప్రాంతాలలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాలను అగ్నిమాపక శాఖ నిర్వహిస్తుందని ఆయన వివరించారు. మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువస్తామని ఆయన తెలిపారు. రేపల్లె మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బంది సేవలు చిరస్మరణీయమన్నారు. అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఏటా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వహిస్తున్నారని ఆయన కొనియాడారు. వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లు ఆవిష్కరించారు. అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక పరికరాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. వీటి వినియోగానికి సంబంధించి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పి.శ్రీనివాసు, ఎ.అనిరుధ్రుడు, ఎన్.నాగేంద్ర రెడ్డి(ఎల్ఎఫ్), వి.సుబ్బారావు, వి.చంద్రమోహన్(డ్రైవర్), ఎం.జనార్ధన రావు, డి.పవన్‌కళ్యాణ్, డి.రాజేష్ గౌడ్(ఎఫ్ఎం), ఎ.నాగార్జున రావు, కె.వెంకటేష్, ఎన్.వెంకటేశ్వరరావు(హెచ్‌జి), విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు సేవలు నిరుపమానం

**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ప్రముఖ ఆడిటర్ స్వర్గీయ మానేపల్లి నరసింహారావు చేసిన సేవలు నిరుపమానమని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో నరసింహారావు 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ లక్షాది రూపాయల విలువైన స్థలాన్ని అమ్మవారి దేవస్థానం కోసం నరసింహారావు అందజేశారని గుర్తు చేశారు. ప్రతి



సంవత్సరం నరసింహారావు కుటుంబ సభ్యులు విద్యార్థులకు పుస్తకాలు, పేదలకు అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి మహాబలేశ్వరరావు, పాలకుర్తి రాము, మానేపల్లి శైలజకుమారి, మద్దుల నారాయణ, బి.శ్రీనివాసరావు, ఎం.జగన్నాధరావు ,బి.వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, ఎం.వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంతో ప్రజల సంక్షేమం సాధ్యం

**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహణ సంప్రదాయం కొనసాగటం ప్రశంసనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 135వ



జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.వి.నాగేశ్వరరావు, ఆలూరి డానియెల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, పార్టీ కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఆర్డీవో బి.శ్రీదేవి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషి ఎనలేనిదన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యా ప్రాధాన్యతపై అంబేద్కర్ సూచనలు ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అంబేద్కర్‌వాదులపై ఉందని జైభీమ్ రావ్ భారత పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్‌రాంజీ అన్నారు. రేపల్లె పట్టణంలోని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ కార్యాలయం, తాలూకా సెంటరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని దేశ ప్రజలు చాటుతున్నారంటే రాజా ్యంగమే కారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు పి.శివ వెంకటేశ్వరరావు, రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబూరావు, ఎన్.వెంకటరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో బిజెపి రేపల్లె రూరల్ కన్వీనర్ డేనియల్, పిన్ని సాంబశివరావు, రాజు ,జి.సాంబశివరావు, పి.రవిచంద్ర, బి.జాన్ విక్టర్, ఎన్.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అవార్డులను అందజేసిన ఆర్డీవో

**రేపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రేపల్లె చైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం తాలూకా సెంటరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డులను రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి అందజేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. సమాజ సేవకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైతన్య వేదిక కన్వీనర్ కొండపల్లి వెంకటేశ్వరరావు



మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థంగా కృషి చేస్తున్న వారి సేవలు ప్రశంసనీయమన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గం ఆచరణీయమని సమాజాభివృద్ధికి పాటుపడుతున్నవారు ఆదర్శప్రాయులని స్పష్టం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ వాగోలు బాబూరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆవుల సాంబశివరావు, దర్శి భాస్కరరావు, బడుగు పావనికుమారి, ప్రముఖ న్యాయవాది దారం సాంబశివరావు, ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ సమాఖ్య కార్యదర్శి రాచబత్తుల శ్రీనివాసరావు, తెనాలి చిన్నారావు, జి.సురేష్, కె.సుధీర్, న్యాయవాది దోవా రమేష్‌రాంజీ, జి.నాంచారయ్య ,మహిళా న్యాయవాది గుంటూరు విజయకుమారి ,ఎం.మోక్షానందం తదితరులను ఘనంగా సత్కరించారు. బిఆర్ అంబేద్కర్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మంగళగిరి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి కోస్తాంధ్ర ఎస్సీ స్థాపనకు అంబేద్కర్ రాజ్యాంగం ఉపయోగపడుతుందని తెలియజేశారు. కోస్తాంధ్ర ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ మేకల లక్ష్మణ్ ను, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి పిల్లి నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొక్క నరసింహారావు ఎస్సీ మోర్చా జిల్లా



మోర్చా జోనల్ ఇన్చార్జ్ శ్రీ మేకల లక్ష్మణ్ మాట్లాడుతూ వాడవాడలా ప్రజలందరూ అంబేద్కర్ జయంతి జరుపుకోవాలని వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే స్ఫూర్తి అన్నారు. గుంటూరు జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశానికి ప్రధానమంత్రి అవటం అంబేద్కర్ రాజ్యాంగం వలననే సాధ్యపడిందన్నారు. సమ సమాజ ఉపాధ్యక్షులు చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లా రాజారావు గారిని ఘనంగా సత్కరించారు. తొలుతభారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, జాతీయ హిందీ బోర్డు సభ్యులు కాండ్రు భాను కిషోర్ పట్టణ కార్యదర్శి పడమటి సురేష్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ యశోద కుమార బాబు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారు. సమాజంలో అందరితో సమానంగా బ్రతకాలని వాళ్లకి కూడా హక్కులు ఉన్నాయని నిరూపించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ, రూరల్ అధ్యక్షులుఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ బుర్రముక్క వేణుగోపాల స్వామి రెడ్డి, అమర నాగయ్య, శివ గోపయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.



# భారతరత్న డా:బి.ఆర్.అంబేద్కర్ కు బిసి నేతల ఘన నివాళి : కేసన శంకరరావు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆర్థిక శాస్త్రవేత్త,గొప్ప రాజ్యనీతిజ్ఞుడు,సామాజిక న్యాయ రథసారథిగా సంఘసంస్కర్తగా భారతరత్న డా: బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా గొప్ప పేరు ప్రఖ్యాతులు గడించారని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. మంగళవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు బీసీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా కేసన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, 2 సంవత్సరముల,11 నెలల, 18 రోజులపాటు శ్రమించి, డాక్టర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకందించారన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ లౌకిక ప్రజాస్వామికగణతంత్ర దేశంగా ఈనాడు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందంటే,అందుకు కారణం భారత అత్యుత్తమ రాజ్యాంగమేనన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వానికి వారు ఎనలేని కృషి చేశారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించి,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాన్నిలక్ష్యాల్ని నెరవేర్చేందుకు,వారి జయంతి సందర్భంగా దేశ ప్రజలందరూ ప్రతిన బూనాలని శంకరరావు పిలుపునిచ్చారు.అనంతరం ర్యాలీగా మంగళగిరి బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు వెళ్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, తిరువీధుల కిరణ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.

# సెయింట్ లారెల్స్ హై స్కూల్లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**గుంటూరు విద్య ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** గుంటూరు ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత




ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు, మేడమ్ శేష కుమారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేని అని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు సీతామహాలక్ష్మి ,ప్రిన్సిపాల్ కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ కన్నా జ్యోతి ,అసిస్టెంట్ హెచ్ఎం ఎం. లక్ష్మి ,ఆఫీస్ ఇన్చార్జి ఎంఎల్ భారతి ,అంజలి, ప్రియాంక, వాసవి, నిసార్ ఫాతిమా, ప్రమీల, సంతోష్ కుమారి తదితరులు అంబేద్కర్ యొక్క గొప్పతనం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వారి ప్రసంగాలలో వివిధ తరగతుల పాఠ్యాంశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రవేశపెట్టాలని సూచించారు.

# ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ రూపకల్పనలో, సామాజిక సమానత్వ సాధనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆర్.వి.ఆర్ జె.సి.ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్



కె.మద్దినేని ఒక ప్రకటన ద్వారా కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి.ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఘన నివాళి

**గుంటూరు విద్య ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** .ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హైమారావు . భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగమని భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతీయ సమాజం ముఖ్య లక్షణం



135వ జయంతిని పురస్కరించుకొని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇన్నాళ్లు అయినా నేటికీ సమాజంలో కులవివక్ష అనేది అంతం కాలేదు, ఏదో ఒక మూల ఏదో ఒక అరాచకం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ నిర్మాణం జరగాలంటే ఈ కులవివక్ష పోవాలి అని, సమసమాజ నిర్మాణం జరగాలి. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బి భారతసమాజ నిర్మాణానికి భారత రాజ్యాంగమే కారణమని అంబేద్కర్ భారతదేశం యావత్తు రుణపడి ఉందని తెలియజేశారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు సాయి విశ్వనాథ్ అంబేద్కర్ ఆశయాలు భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ టీచర్స్ కన్వీనర్ పి లలిత బాబు, గుంటూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్ .వేణుగోపాలరావు, గుంటూరు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.వి.రాఘవులు, టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు టి.రవి, నగర కార్యదర్శి కె. పూర్ణచంద్రరావు, ఐడీబీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన యుగ సమాజాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక అసమానతలు కుల వ్యవస్థ : ఏసుబాబు

**గుంటూరు విద్య ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ అధ్యక్షతన కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల గొంతు, సామాజిక న్యాయ సంగ్రామ స్వరమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఆచరిస్తూ మేము అన్నర దేశభక్తి భావంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొంటున్నామన్నారు. బాబాసాహెబ్ చేసిన సేవలు, పోరాటాలు ,భారతదేశ చరిత్రలో ఎన్నటికీ మర్చిపోలేని స్వర్ణాక్షరాల్లో నిలిచిపోతాయన్నారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా మహిళల హక్కులకు వారి శ్రేయసుకు లోక్ సభలో మాట్లాడిన ధీరుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని



కొనియాడారు ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం స్వేచ్ఛ న్యాయం అనే మూల స్తంభాలను నాటారన్నారు. ఈరోజు కూడా ఆయన సిద్ధాంతాలు మాకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. అయితే ఇప్పటికీ కుల వ్యవస్థ అసమానతలు దారిద్రం మన సమాజాన్ని వెంటాడుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను సమూలంగా నిర్మించాలంటే అంబేద్కర్ స్ఫూర్తిని అమలు చేయాలన్నారు .అంబేద్కర్ భావజాలాన్ని అమలుచేసి సామాజిక న్యాయం సాధించేందుకు అందరికి పిలిపిస్తున్నామన్నారు. జాతీయ భేదం మత భేదం లేకుండా అందరూ సమానులు అనే అంబేద్కర్ మాటలు మాకు మార్గదర్శకాలు అన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లపాడు ఎస్సీ కాలనీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలు

**గుంటూరు విద్య ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధ రావు ఆధ్వర్యంలో నల్లపాడు ఎస్సీ కాలనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ నందు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భోజన కార్యక్రమాలు నిర్వహించి పేద పిల్లలకు పుస్తకాలు పెన్నులు అందించారు .కార్యక్రమంలో స్థానిక ఏ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ రవి చేబ్రోలు మాట్లాడుతూ దళిత శక్తి, జై భీమ్ అని నినాదాలు ఇచ్చారు. ప్రజల మనిషి అంబేద్కర్ అని కొనియాడారు. గుంటూరు పరిశుద్ధ రావు మాట్లాడుతూ చట్టాలు భావితరాలకు, అంబేద్కర్ జాతీయ భావాలు



అన్ని రంగాలలోని అందరికీ సమానత్వం సమాన అవకాశాలు కల్పించాలని చెప్పారు. అంబేద్కర్ అద్భుత జ్ఞానం గురించి అందరూ తెలుసుకోవాలని, పేదల పాలిట పెన్నిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అంబేద్కర్ స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలియజేశారు. భారత దేశంలో ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథం గా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానం రత్నం రాజు, విప్పర్ల అమరేశ్వర రావులు మహనీయుని సేవలు స్మరించుకుంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు కార్యక్రమంలో గుంటూరు ప్రఖ్యాత్, గుంటూరు కుటుంబరావు, విప్పర్ల మత్తయ్య, శానం రవి, మెరుగు రత్నబాబు, తిరుపతి ప్రదీప్, సూరి హరీష్, బి. ప్రతాప్, పి. ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా వృద్ధాశమంలో పండ్ల పంపిణీ చేసిన దేగల ప్రభాకర్

**గుంటూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా గుంటూరు శ్రీనగర్ 7వ లైన్‌లోని మాతృశ్రీ వృద్ధాశ్రమంలో టీం దేగల ఆధ్వర్యంలో సునీల్, హనీఫ్ మరియు వారి టీం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి సామాజిక బాధ్యత.డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు సమాజంలో సమానత్వం, న్యాయం మరియు సేవా భావాన్ని పెంపొందించడానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలోని వృద్ధులు అనుభవ సంపత్తి కలిగిన వారు కావడంతో, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. వారి సంక్షేమం కోసం



ముఖ్య అతిథిగా హాజరైన ఆపిఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ గారు స్వయంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితి, అవసరాల గురించి ఆరా తీశారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారికి ధైర్యం నింపారు.ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ,"డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం మనందరికీ ప్రేరణ. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు,గౌరవం ఉండాలనే ఆయన ఆశయాలను మనం ఆచరణలో పెట్టాలి. ముఖ్యంగా వృద్ధులను గౌరవించడం, వారికి తోడ్పాటు అందించడం మన ఇలాంటి సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇలాంటి వృద్ధాశ్రమాల్లో ఉన్న పెద్దలను ఆదరించడం ద్వారా మనం నిజమైన మానవత్వాన్ని చాటుకోవచ్చు.టీం దేగల సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వృద్ధులకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా చలమయ్య కళాశాలలో ఫేర్వెల్ డే

**గుంటూరు విద్య ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** గుంటూరు స్థానిక సంగడిగుంట లోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో మంగళవారము మూడు సంవత్సరముల కోర్సు పూర్తిచేసుకుని కళాశాలను వీడుతున్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్య నారాయణ అధ్యక్షత వహించగా, బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలువబడినారు.ముఖ్యఅతిథి, బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు



రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు చదువు నేర్పుతున్న గురువులను గౌరవించాలని, తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగానూ, సోదర భావంగాను మెలగాలని అన్నారు. నేడైతే అది మచ్చుకైనా కనిపించుకున్నదని అన్నారు. నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ. ఐ. ) వచ్చాక విద్య విధానంతోపాటు మానవుని మేధా పరిజ్ఞానంలో కూడా వింతైన మార్పులు తొంగి చూస్తున్నాయని అన్నారు. బిడ్డ తల్లి కడుపునుండే మేధోసంపత్తిని కలిగి ఉంటున్నాడని అన్నారు. చదువు అనేది కేవలము డిగ్రీల కోసం కాక సమాజానికి మేలు కరంగా ఉండేట్లు ఉండాలని అన్నారు. భారతదేశ రాబోయే రోజుల్లో అత్యున్నత శక్తిగా అవతరించబోతున్నదని, దేశ ఆర్థిక పరిపుష్టికి మీవంటి యువతీ యువకులపై గురుతర బాధ్యత ఉన్నదని అన్నారు. కళాశాల అధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టమైన పనిని కూడా ఇష్టంతో చేస్తే తేలికగా అవుతుందని, కేవలం విద్యపై మాత్రమే దృష్టి పెట్టడంకాక, మానవ విలువలు, సామాజిక సేవ కూడా కలిగి ఉండాలని అన్నారు. విజయం అనేది శ్రమ మరియు కృషితోనే సాధ్యమవుతుందని మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు తమ ఆలోచన విధానం మార్చుకుని నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని అన్నారు. కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ లక్ష్యంపై మక్కువ పెంచుకొని ఆదిశగా కృషి చేస్తే విశ్వశక్తి సైతం విజయానికి తోడవుతుందని అన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువు అని, నడక నేర్పే నాన్న రెండో గురువు అని అన్నారు. లోకంలో శిశువు ఎలా నడుచుకోవాలో నేర్పే మూడో గురువు ఉపాధ్యాయుడు అని, కాబట్టి గురువులయెడల వినమ్రతతో మెలగాలని అన్నారు. మనిషి తన అజ్ఞానాన్ని తెలుసుకోవడమే నిజమైన విజ్ఞానమని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలిపిన సూక్తిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొలుత రెండవ సంవత్సరం బి.కాం., విద్యార్థి మణికంఠ ప్రార్థనాగీతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ ఫేర్వెల్ డే ని పురస్కరించుకొని ఒకటి, మూడు మరియు ఐదవ సెమిస్టర్ ఫలితాలలో అత్యున్నత మార్కులతోనూ, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గ్రూపులు వారీగా వారి ఫోటోలతో కూడిన మెమెంటోలను అందించారు మరియు వారి తల్లిదండ్రులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు కళాశాల వార్షిక నివేదికను చదివారు. ఈ ఫేర్వెల్ డే సందర్భంగా నిర్వహించిన పలు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విచ్చేసిన అతిథులచే బహుమతులను అందించారు. కార్యక్రమ చివరలో విద్యార్థుల ఆట పాటలతో, స్కిట్లు, నాటికలతో ఎంతో ఉల్లాసంగా ముగిసినది.

# మనువాదుల పాలకుల నుండి రాజ్యాంగంను రక్షించికుందాం : దేశాన్ని కాపాడుకుందాం

## దళిత బహుజన పార్టీ పిలుపు.

**గుంటూరు విద్య ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** ప్రపంచ మేధావి మానవ హక్కుల ఉద్యమ పితామహుడు భారత్ రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ 135 జయంతి మహోత్సవాలు సందర్భంగాదళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి. కృష్ణ స్వరూప్ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల అంబేద్కర్ విగ్రహం నకు భారీ గజ మాల తో ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగం ను రద్దు చేయడానికి ఎన్డీఏ పాలకులు సిద్ధం




అయ్యారని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేసారు. రాజ్యాంగం రక్షణ కోసం రాజ్యాంగం ను సంపూర్ణం గా అమలు కోసం మనువాద పాలకులు పైన దళిత బహుజన సమాజం తిరుగుబాటు చేయకపోతే బౌషత్ లేదని ప్రధానంగా గా దళిత బహుజన సమాజానికి బానిసత్వం తప్పదన్నారు. అనగారిన కులాలు శ్రామిక ప్రజలు పొలిటికల్ పవర్ సాధన ద్వారా నే సమస్త జీవన రంగాల్లో సోషల్ జస్టిస్ఆత్మగౌరవం ఉంటుందన్నారు. రాజ్యాధికారం హస్తగతం చేయడం ద్వారా దళిత బహుజన సమాజానికి విముక్తి వస్తుందన్నారు.ఇదియే డాక్టర్ . అంబేద్కర్ కి మనం ఇచ్చే నిజమైన ఘనమైన నివాళులు అని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.పొలిటికల్ పవర్ లేకపోతే బానిసత్వం తప్పదన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఇంచార్జ్ ఎస్. ఆంజనేయకుమార్, యూత్ విభాగం అధ్యక్షులు కొండలరావు హై కోర్టు అడ్వకేట్స్ ఎ.రామకృష్ణ ఎమ్.సరళ . మాలమహానాడు విజయవాడ సిటీ మహిళ విభాగం అధ్యక్షురాలు బాల కోట ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 135వ అంబేడ్కర్ జయంతి వేడుకలు

**చెరుకుపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, మల్లాది రామకృష్ణ, సుబ్బయ్య, పూషడుపు కుమారస్వామి, నాగుల నరేంద్ర, వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ పీటా నాగమోహన్ కృష్ణ, పలు వురు వైసీపీ నాయకులు, అభిమానులు వైఎస్ఆర్ విగ్రహాలకు ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.



